ఆంధ్రప్రదేశ్ తెలుగు దినపత్రిక

www.epaper.nijamnews.in

# నిజం చెప్పుతాం

సంచిక : 01 సంపుటి : 65 ఎడిటర్ : క్రాంతి కుమార్ 20 - 11 - 2024 బుధవారం 4 పేజీలు వెల : 4/-

# జిల్లా రోడ్లపైనా టోల్

## వ్యతిరేకిస్తే గుంతలే గతి : శాసనసభలో చంద్రబాబు



**అమరావతి ( నిజం చెబుతాం ) :** 'జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర, జిల్లా స్థాయిలోని అన్ని ప్రధాన రోడ్లపై టోల్‌గేట్లు ఏర్పాటుచేయాలని ఆలోచిస్తున్నాం. రోడ్ల నిర్వహణను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగిస్తాం. వారు టోల్ ఫీజు వసూలు చేసుకుంటారు. దీనికి ప్రజలను ఒప్పించాల్సిన బాధ్యత ఎంఎల్‌ఏలదే. ఎక్కడైనా వ్యతిరేకిస్తే అక్కడ గుంతల రోడ్లతోనే ఉండాలి.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం సాయంత్రం శాసనసభలో రహదారుల అంశంపై మాట్లాడుతూ ఆయన ఈ విషయం ప్రస్తావించారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని రోడ్లపైన

4వ పేజీలో

# ప్రజలకు చేరువలో ప్రసూతి సేవలు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పెంపొందించేలా : కలెక్టర్





**కాకినాడ, నవంబర్ 19 ( నిజం ప్రతినిధి ) :** ప్రజలకు చేరువలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసూతి సేవలు అందించి, ఆసుపత్రి ప్రసవాల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వైద్యాధికారులను కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని పిహెచ్సిలు, యూపిహెచ్సీలలో ప్రజలకు అందిస్తున్న సేవలు, నిర్ధేశిత లక్ష్యాల సాధన అంశాలపై సమీక్షించారు. గత ఆరుమాసాల కాలంలో జిల్లాలోని 44 పిహెచ్సిలు, 23 యుపిహెచ్సిలలో కేవలం 400 ప్రసవాలు నిర్వహించడం పట్ల అంసతృప్తి వ్యక్తం చేసారు. వచ్చిన ప్రతి ప్రసూతి కేసును ఏరియా, జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేయడం సరికాదని, సురక్షితమైన కేసులన్నిటినీ పిహెచ్సీ, సిహెచ్సీ స్థాయిలోనే నిర్వహించాలని సూచించారు. ప్రతి పిహెచ్సీలో నెలకు కనీసం 15 ప్రసవాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే పిహెచ్సి వైద్యాధికారులు తమ కేంద్రం పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న యుక్తవయస్సు బాలికలలో రక్తహీనతకు లోనైన వారిని గుర్తించి నివారణకు చర్యలుచేపట్టాలన్నారు. ఓరల్, సర్వైకల్, బ్రెస్ట్ కాన్సర్ కేసులను, తొలిదశలోనే గుర్తించి నివారించేందుకు చేపట్టిన ఎన్. సి.డి. 3.0 సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద 70 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్లకు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న 5 లక్షలల వరకూ ఉచిత ఆరోగ్యా భీమా కొరకు జిల్లాలో అర్హులైన లబ్దిదారులందరినీ నమోదు చేయాలన్నారు. జిల్లాలో మెరుగైన వైద్య పర్యవేక్షణ, పోషకాహర సేవలతో మాతా శిశు మరణాలను నివారించాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డియంహెచ్ఓ జె.నరశింహనాయక్, అడిషనల్ డియంహెచ్ఓలు, పిహెచ్సి, సిహెచ్సీల వైద్యాధికారులు పాల్గొన్నారు.



# రీ సర్వే అర్జీలను డిసెంబర్ 31 లోపు పరిష్కరించాలి

- గొర్రెల యూనిట్లను లబ్దిదారులతో ఏర్పాటు చేయించే విధంగా చర్యలు చేపట్టండి
- ఈ క్రాప్ బుకింగ్ ఫిబ్రవరి 15 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టండి
- ఈ ఏడాది 10 వ తరగతి పరీక్షలో ఏ ఒక విద్యార్థి కూడా ఫెయిల్ అవ్వకూడదు : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, నవంబర్ 19 ( నిజం చెబుతాం ) :** రీసర్వే అర్జీలను డిసెంబర్ 31 లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెవెన్యూ అధికారులను ఆదేశించారు..మంగళవారం ఆదోని పట్టణం లోని విమల రీజెన్సీ లో ఆదోని డివిజన్ రెవెన్యూ ఆఫీసర్స్, ఇతర శాఖలకు సంబంధించిన డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..రెవెన్యూ, పి జి ఆర్ ఆర్ఎస్ వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇంజనీరింగ్, వైద్య, ఆరోగ్యం, విద్య తదితర శాఖలకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో లోతుగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే కి సంబంధించి గ్రామ సభలు అన్నీ పూర్తిఅయ్యాయన్నారు. డివిజన్ లో 7 వేల 482 వరకు పిటిషన్ లు వచ్చాయన్నారు. వీటిని ఎస్ఓపి ప్రకారం డిసెంబర్ 31 లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..తహసీల్దార్లు గ్రామాల వారీగా షెడ్యూల్ రూపొందించుకొని ఒక రోజు ముందు నోటీసు లు ఇచ్చి, గ్రామాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.. వచ్చిన అర్జీలలో మ్యుటేషన్ కేసులు ఉంటే దగ్గర ఉండి వారితో దరఖాస్తు పెట్టించి వాటిని పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు..వివిధ అంశాలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను ఇంత గతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. చాలా రోజుల నుంచి తిరిగినా పరిష్కారం కాలేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అర్జీలు వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు... నెలకు సగటున ఒక్కొక్క తహసిల్దార్ కు 15 పిటిషన్లు రావొచ్చన్నారు..వీటిలో 5,6 క్లిష్టమైన సబ్జెక్టులకు సంబంధించిన అర్జీలు ఉంటాయని, కిందిస్థాయి సిబ్బంది మీద ఆధారపడకుండా తహసిల్దార్ లు స్వయంగా ఫీల్డ్ కి వెళ్లి, వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటే ప్రజల్లో విశ్వాసం కలుగుతుందని కలెక్టర్ తహసిల్దార్లకు సూచించారు. ఆఫీస్ లో కూర్చుని ఎండార్స్మెంట్లు ఇస్తే నాణ్యత ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు.. డివిజన్ లో రీ ఓపెన్ కేసులు 9, సిఎంఓ గ్రీవెన్స్ లు 4 పెండింగ్ లో ఉన్నాయని, ఫీల్డ్ కి వెళ్లి వెరిఫై చేసి ఈ సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న రెవెన్యూ అంశాలపై తహసిల్దార్ ల నుండి నివేదికలు తెప్పించుకోవాలని కలెక్టర్ డి ఆర్ ఓ ను ఆదేశించారు.. ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులకు సంబంధించి క్యాస్ట్ వెరిఫికేషన్ రిపోర్ట్ అడుగుతున్న సందర్భంలో వారంలోపు వెరిఫై చేసి రిపోర్టును పంపాలని కలెక్టర్ సూచించారు. నేషనల్ లైవ్లీ హుడ్ మిషన్ పథకం కింద మండలానికి 10 లక్షల రూపాయల విలువ కలిగిన 2 గొర్రెల యూనిట్లను లబ్దిదారులతో ఏర్పాటు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. ఈ పథకం మంచి పథకం అని, 50 శాతం సబ్సిడీతో పాటు 40% రుణం తీసుకోవచ్చని, 10% మాత్రమే లబ్ధిదారు చెల్లించాల్సి ఉంటుందని,ఈ విషయాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. వ్యవసాయానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఈ క్రాప్ బుకింగ్ ఫిబ్రవరి 15 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. ఆదోని డివిజన్ లో సి సి ఆర్ సి కార్డులు ఇవ్వడంలో కూడా 81.51 శాతం మాత్రమే సాధించారని 100 శాతం పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..పెద్ద కడుబూరు, నందవరం, గోనెగండ్ల మండలాలు 70 శాతం పురోగతి సాధించారని, గోనె గండ్ల మండలం ప్రతి అంశంలోను వెనుకబడి ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. పెద్ద కడుబూరు మండ లం అతి తక్కువ పురోగతి సాధించినందున మండల వ్యవసాయ శాఖ అధికారికి షో కాజ్ నోటీసు ఇవ్వాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. సి సి ఆర్ సి కార్డులు ఇప్పించే విషయంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. సీసీఆర్సీ కార్డులు ఇప్పించడమే కాకుండా బ్యాంక్ లతో మాట్లాడి లోన్ లు ఇప్పించే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల వ్యవసాయ అధికారులను, తహసీల్దార్ లను ఆదేశించారు.. హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబంధించి ఫీల్డ్ లెవెల్ లో వెరిఫై చేసి సర్టిఫై చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. ఉపాధి హామీ, మెటీరియల్ కంపోనెంట్ కి సంబంధించి శాంక్షన్ చేసిన పనులను వెరిఫై చేసేందుకు ఎంపిడిఓ లు వారం రోజులలో 4 రోజులు ఫీల్డ్ లో ఉండేలా షెడ్యూల్ రూపొందించుకోవాలన్నారు.ఆదోని డివిజన్ లో ఆయిల్ పామ్ లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా సమావేశాలను నిర్వహించుకుని పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ కి సూచించారు.. ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కి సంబంధించి డ్రిప్ కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడంలో పెద్ద కడుబూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాలు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆర్ అండ్ బి కి సంబంధించి మొదటి ప్రాధాన్యతగా పెద్ద పెద్ద గోతులు, యాక్సిడెంట్ లు ఎక్కువ అవుతున్న ప్రదేశాల్లో ముందుగా గుంతలను పూడ్చి వేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.. కోడుమూరు నుంచి దేవనకొండ వరకు కొంత పూడ్చారని, బిల్లే కల్ వద్ద పెద్ద గుంత ఉందని, పూడ్చివేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ సీసీ రోడ్ల పనులకు సంబంధించి ఆదోని డివిజన్ లో 266 పనులను శాంక్షన్ చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 256 గ్రౌండ్ అయ్యాయని, 44 పనులు పూర్తి అయ్యాయని, ఆదోని మండలంలో పనులు నిదానంగా జరుగుతున్నాయని పనులలో పురోగతి తీసుకొని రావాలనిక లెక్టర్ ఆదేశించారు... రోడ్ల పనులను డిసెంబర్ 31 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈని ఆదేశించారు. చెత్త సంపద తయారీ కేంద్రాలు ఆదోని డివిజన్ లో 203 కి గాను 153 పూర్తి చేశారని, ఇంకా పూర్తి చేయకుండా పెండింగ్ లో ఉండడం ఏంటని కలెక్టర్ ఎంపిడిఓ లను ప్రశ్నించారు.. అత్యధికంగా ఆదోని మండలంలో 17, కౌతాళం మండలంలో 14, పెద్ద కడుబూరు లో 9 పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. భూ సమస్యలు ఏమైనా ఉంటే జాయింట్ కలెక్టర్, ఆదోని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలన్నారు... పిఆర్ వన్ యాప్ లో ట్యాంకుల క్లోరినేషన్ చేసే ప్రక్రియలో కౌతాళం మండలంలో 27 ట్యాంక్ లు ఉంటే కేవలం 1 ట్యాంక్ క్లోరినేట్ చేయడం ఏంటని, మంత్రాలయం లో 15 ట్యాంక్ లు ఉంటే 11 ట్యాంక్ లు క్లోరినేట్ చేయకపోవడం ఏంటని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ లను ప్రశ్నించారు.. ప్రతిరోజు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు..ఉపాధి హామీ పనులకు సంబంధించి పనులు కల్పించడంలో ఆదోని, పెద్ద కడుబూరు, కోసిగి, నందవరం మండలాలు వెనుకబడి ఉన్నాయని పనులు కల్పించడంలో పురోగతి సాధించాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. మార్చి మాసం నాటికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళిక రూపొందించుకొని లక్ష్యాల్ని సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు.. గోకులం పనులలో హొళగుంద, కోసిగి, కౌతాళం, నందవరం మండలాలు ఇంకా పనులు మొదలు పెట్టలేదని త్వరితగతిన పనులు మొదలు పెట్టి పురోగతి సాధించాలన్నారు.. హౌసింగ్ కి సంబంధించి జిల్లాలో అత్యధికంగా ఆదోనిలో ఇళ్ల నిర్మాణాలకు ఎక్కువ టార్గెట్ ఉందని, ఇక్కడ నిర్దేశించిన లక్ష్యాలను సాధించినట్లైతే జిల్లా స్థాయిలో ప్రగతి సాధించవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు..సంక్షేమ వసతి గృహాల్లో బెడ్ షీట్ లను పంపిణీ చేశారా? లేదా? అని కలెక్టర్ సంక్షేమ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.. విద్య శాఖకి సంబంధించి ఈ ఏడాది 10 వ తరగతి పరీక్షలో ఏ ఒక విద్యార్థి కూడా ఫెయిల్ అవ్వకూడదని కలెక్టర్ పేర్కొన్నారు..వెంటనే స్పెషల్ క్లాస్ లు నిర్వహిం చాలన్నారు... పాస్ కాలేని వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏ సబ్జెక్టులో బలహీనంగా ఉంటే ఆ సబ్జెక్టులో పాస్ అయ్యే విధంగా వారిపై ఫోకస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టీచర్లు లీవ్ అప్లై చేయకుండా అయిన వారికి సంబంధించి, ఏ సమస్య లేకుండా ఆబ్సెంట్ అయిన వాళ్ళ పై విచారించి రిపోర్ట్ ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... అపార్ కార్డు జనరేషన్ లో ఆదోని డివిజన్ 67 శాతంలో ఉందని, పురోగతి సాధించాలన్నారు.. కొత్తగా ఆధార్ కార్డు కొరకు ఆధార్ సెంటర్ కి దరఖాస్తు చేసుకున్న వాటిని, ఆధార్ కార్డులో డేట్ ఆఫ్ బర్త్ లో తప్పులు ఉన్న వాటిని సరి చేసేందుకు దరఖాస్తు చేసుకున్న వాటిని తహసీల్దార్లు మానిటర్ చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. యు డైస్ యాప్ లో ఆధార్ కార్డుతో మిస్ మ్యాచ్ అయిన వాటిని సరిచేయడంలో పేరెంట్స్ తో సర్టిఫై చేసుకొని యు డైస్ యాప్ లో సరి చేయాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లను ఆదేశించారు.. కౌతాళం లో ఆధార్ సెంటర్ లేనందున అపార్ కార్డు జనరేషన్ చేయడంలో సమస్యలు ఎదురవుతున్నాయని ఎమ్ఈఓ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే మొబైల్ ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు.. వైద్య శాఖ కి సంబంధించి గర్భిణీ స్త్రీలను రిజిస్ట్రేషన్ చేయడంలో 100 శాతం పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు.. ఆదోని ఎం సి హెచ్ ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న 12 మంది నర్సులతోపాటు మరో ఎనిమిది మంది నర్సులను పంపించడం జరిగిందని, వీరిని షిఫ్ట్ పద్ధతిలో నియమించి వైద్య సేవలు సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ కి సంబంధించి ఎన్ని గ్రామాల్లో క్లోరినేషన్ చేసిన నీటిని అందిస్తున్నారని అని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆరా తీశారు.. హనవోలు, పెసలబండ గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ సమస్యలు, సాండ్ బెడ్ సమస్యలు ఉన్నాయని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు.. జిల్లా పరిషత్, మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల నిధులతో ఫిల్టర్ బెడ్స్ ఏర్పాటు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇకపై ప్రతినెల డివిజనల్ స్థాయి సమావేశాలను నిర్వహిస్తామని అధికారులందరూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ,జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కార్యదర్శి కి సిపియం వినతి



**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ( నిజం బ్యూరో ) ( రామరాజు) నవంబర్ 19 :** రాష్ట్రవ్యాప్తంగా సిపియం చేపట్టిన ప్రజాపోరు లో భాగంగా ఇంద్రపాలెం కార్యదర్శి యం.శివప్రసాద్ గారిని ని కలిసి వినతిపత్రం అందచేయడం జరిగింది. గ్రామాన్ని తక్షణమే కాకినాడ కార్పొరేషన్ లో విలీనంచేయాలని, ఇది తప్ప వేరేమార్గం లేదని వివరించారు../డ్రైనేజీలపై కల్వర్టులు వేయాలని ,పూడికతీయాలని ,వేసినకల్వర్టులు నాణ్యతలేదని వాటిని రిపేరుచేయాలని, పనులను లైసెన్సుకలిగిన కాంట్రాక్టర్లకు మాత్రమే అప్పచెప్పాలని,పనుల్లో రాజకీయ జోక్యాన్ని నివారించాలని కోరారు.దీర్ఘకాలిక సమస్యగా ఉన్న కుక్కలు, పందులు లను నివారించి ఆవులను నియంత్రి ంచాలని కోరారు. పరిశు ద్ధ్యాన్ని మెరుగు పరిచి చెత్తసేకరణ రోజువిడిచి రోజు చేయాలని.. వివిధ కార్యాలయాలు ఆఫీసుల్లోనూ అనధి కారికంగా పనిచేస్తున్న మన సిబ్బంది ని తక్షణమే వెనక్కి పిలిపించి గ్రామవిధుల్లో ఉంచాలని కోరారు.. పంచాయతీ ఆదాయం, వ్యయం , జమలు, ఖర్చుల పై అప్రమత్తత కలిగి ఉండాలని, గతంలో జరిగిన అవకత వకలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. శ్మసానం పై ఆక్రమణదారుల దృష్టి అలాగే ఉందని వారిపై ఒక నిఘావేసి ఉంచాలని ,కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు వాసంశెట్టి చంద్రరావు, చింతపల్లి వెంకటరమణ,చిట్టూరి విజయ్ కుమార్, పేరూరి నాగదేవి, శ్రీనివాస్ ,గుండుబోగుల శ్రీనివాస్, చిట్టూరి కిరణ్ కుమార్ , మంజన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నానాజీ కృషితో నిధులు విడుదల

**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ( నిజం బ్యూరో ) ( రామరాజు) నవంబర్ 19 :** కాకినాడ రూరల్ మండలంలోని ఎన్నికలు జరగని 6 గ్రామపంచాయతీలకు స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీ కృషితో స్టాంప్ డ్యూటీ నిధులు విడుదలయ్యాయని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా చెల్లించలేని నిస్సహాయ స్థితిలో ఉన్న గ్రామ పంచాయతీలకు స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల కాని విషయాన్ని ఎమ్మెల్యే నానాజీ దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి జిల్లా రిజిస్ట్రార్తో మాట్లాడారని అన్నారు. ఈ విషయాన్ని



ఇటీవల శాసనసభలో కూడా ఆయన ప్రస్తావించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు ఏ విధమైన నిధులు విడుదల కాలేదని మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని రకాల నిధులు విడుదలవుతున్నాయని ఆయన ప్రస్తావించడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసి అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే నానాజీ కృషి అభినందనీయమని అడబాల తెలిపారు.

# వినియోగదారులకు నాణ్యమైన టెలికాం సేవలు

## - టెలికమ్యూనికేషన్స్ అదనపు కార్యదర్శి గుల్జార్ నటరాజన్

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబరు 19 :** వినియోగ దారులకు నాణ్యమైన టెలికాం సేవలు అందించాలని కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ అదనపు కార్యాదర్శి గుల్జార్ నటరాజన్ ఆదేశించారు. మండలంలోని వంజంగి గ్రామ సచివాలయం, ఎంపిపి పాఠశాల, డోకులూరు పంచాయతీ మండి పుట్టు గ్రామం వద్ద రూ.87 లక్షల వ్యయంతో నిర్మించిన బి ఎస్ ఎన్ ఎల్ సెలటవర్ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంజంగి పంచాయతీలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలు ఉ న్నాయి ? సొంత భవనాలు ఎన్నింటికి ఉన్నాయి ? రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తలతో మాట్లాడి ఆసుపత్రి ప్రసవాలపై ఆరా తీసారు. ఆశా కార్యకర్తల పరిధిలో ఎంత మంది గర్భవతులు ఉన్నారని, గర్భవతులకు అందిస్తున్న వైద్య సేవలపై ప్రశ్నించారు. గత ఏడాది ఆసుపత్రి ప్రసవాలు ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంజంగి మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ఆంగ్ల పాఠ్యాంశాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేసారు.

### మండిపుట్టు గ్రామంలో ఘన స్వాగతం

డోకులూరు పంచాయతీ మండిపుట్టు గ్రామంలో రూ.87 లక్షలతో నిర్మించిన బి ఎస్ ఎన్ ఎల్ సెల్ టవరును పరిశీలించారు. ముందుగా అక్కడ గిరిజనులు గిరిజన సాంప్రదాయంలో ఘనంగా స్వాగతం పలికారు. మొబైల్ టవర్, సోలార్ పవర్, పవర్ ప్లాంట్, ఈనోట్ బి సిగ్నల్ విధానాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సెల్వర్ నిర్మించడం వలన ప్రయోజనం ఉందాని గ్రామస్తులను అడిగితెలుసుకున్నారు. సెల్ టవర్ పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సెల్వర్ నిర్మించడం వలన ప్రయోజనం ఉందాని గ్రామస్తులను అడిగితెలుసుకున్నారు. సెల్ టవర్ నిర్మాణం వలన కమ్యూనికేషన్ పెరిగిందని, కొన్ని చిన్నపాటి మొబైల్ ఫోన్లలో సక్రమంగా మాటలు వినపడటంలేదని గ్రామస్తులు అదనపు కార్యదర్శి దృష్టికి తీసుకుని వచ్చారు. సక్రమంగా వాయిస్ వినబడకపోవటానికి గల సాంకేతిక కారణాలను వారం రోజుల్లో పూర్తి చేసి సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరచాలని బి ఎస్ ఎన్ ఎల్ అధికారులను ఆదేశించారు.మండిపుట్టు గ్రామం వద్ద సెల్ టవర్ నిర్మాణం వలన డోకులూరు, బరిసింగి పంచాయతీలలోని గొట్టిపల్లి, డేగల వీధి, మండిపుట్టు, మసిపుట్టు గ్రామాలకు సిగ్నల్ సేవలు అందుబాటులోకి వచ్చాయని డోకులూరు



సర్పంచ్ కె. సన్నిబాబు వివరించారు.

### సెల్ టవర్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

అనంతరం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశ మయ్యారు. మంజూరు చేసిన సెల్ టవర్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బి ఎస్ ఎన్ ఎల్, జియో సెల్, ఎయిర్ టెల్ సెల్ టవర్ల నిర్మాణాల పురోగతి పై సమీక్షించారు. బి ఎస్ ఎన్ ఎల్ టవర్ల నిర్మాణాలలో జాప్యం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. సెల్ టరప్ల నిర్మాణాలలో అలసత్వం ప్రదర్శిస్తే బి ఎస్ ఎన్ ఎల్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం రూ.12 కోట్ల నిధులు విడుదల ఆకాంక్ష జిల్లాల అభివృద్ధిలో భాగంగా వ్యవసాయం విద్య, వైద్య ఆరోగ్యం,నైపుణ్యాభివృద్ధి, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.12 కోట్ల నిధులు విడుదల చేసిందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలు, తాగునీటి పథకాల పనులను తర్వరితగతిన ప్రారంభించి పనులు వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. బి ఎస్ ఎన్ ఎల్ కు 565 టవర్లు మంజూరు చేయగా 157 పూర్తి చేసారని అన్నారు. జియోకి 465 టవర్లకు 413 పూర్తి చేసారని అన్నారు. బి ఎస్ ఎన్ ఎల్ టవర్ల పనులపై అసంతృప్తి వ్యక్తం చేసారు. ఆప్టికల్ ఫైబర్ కేబుల్ 394 పనులకు 228 పూర్తి చేసారని చెప్పారు. సెల్ టవర్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షించాలని ఐటిడి ఏ పి ఓకు సూచించారు. అనంతరం మండలంలోని మోదా పల్లి కాఫీ తోటలను పరిశీలించారు. కాఫీ తోటలు, మిరియాల సాగు ద్వారా గిరిజన రైతులు పొందుతున్న ఆదాయాలను అడిగి తెలుసు కున్నారు. కాఫీ రైతులతో ముచ్చటించి ఐటిడి ఏ అందిస్తున్న ప్రోత్సాహాన్ని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, ఐటిడి ఏ పి. ఓ . వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి ఎఫ్. ఓ .పి.వి. సందీప్ రెడ్డి, డి. ఆర్. ఓ . పద్మలత, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, సిపి ఓ ఎస్ ఎస్ ఆర్ కె. పట్నాయక్, నీతి ఆయోగ్ ప్రాగ్రాం అధికారి నారాయణ రెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ ఆపరేషన్స్ జి. ??. యాడమ్స్, డిజి ఎంలు ఎం. సత్య ప్రసాద్, ఆర్ శ్రీకాంత్ పట్నాయక్, బివివి నగేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, గిరిజన సంక్షేమశాఖ ఇన్చార్జి ఉప సంచాలకులు ఎల్. రజని, డి. ఇ. ఓ బ్రహ్మాజీరావు, పి. హెచ్. ఓ ఎన్. అశోక్, కాఫీ బోర్డు డిడి. ఎస్.రమేష్, సిడిపి ఓ పి. ఝాన్సీ రాణి, జియో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 26వ రోజు క్లబ్ డ్రైవర్ల ఆందోళన

## - పాటలు పాడుతూ నిరసన తెలియజేసిన క్లాప్ డ్రైవర్లు

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం బ్యూరో ) ( రామరాజు) నవంబర్ 19 :** క్లాప్ వాహన డ్రైవర్లు పాట పాడుతూ తమ నిరసనను తెలియజేశారు వీరి ఆందోళన నేటికీ 26 రోజులు పూర్తవుతుంది అయినా కానీ వారి మూడు నెలలు బకాయి జీతాలు వారికి నేటికీ చెల్లిం చలే దు. నేటి ఆందోళన కార్యక్ర మా నికి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలక వెంకటరమణ హాజరై మాట్లాడుతూ బకాయి జీతాల చెల్లింపు విషయం మున్సిపల్ అధికారులు వేగవంతం చేయాలని అన్నారు. కాకినాడ నగర కార్పొరేషన్ నుంచి జీతాల నిమిత్తం పంపి ంచిన 30 లక్షల రూపాయలు ఎక్కడ ఆగినవో తెలుసుకొని వాటిని పరిష్కరించి జీతాలు పడే



విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ లో మూడు నెలల జీతాల కోసం ఇంత పెద్ద ఉద్యమం చేసే పరిస్థితిలు అధికారులే కలగజేసారని ఇటువంటి పరిస్థితులు రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు జీతాల విషయం పరిశీలన చేస్తే ఇంతవరకు ఈ సమస్య వచ్చి ఉండేది కాదని అన్నారు. జిల్లాలో ఉన్న పీఎఫ్ అధికారులు కూడా కార్మికులకు రెగ్యులర్గా పిఎఫ్ అమౌంట్ పడుతుందా లేదా అనే పరిశీలన కూడా చేస్తున్న పరిస్థితులు కనిపించడం లేదని ఒకవేళ పరిశీలించి ఉంటే క్లాప్ డ్రైవర్లకు 9 నెలల నుంచి కాంట్రాక్టర్ పిఎఫ్ చెల్లించకపోతే కాంట్రాక్టర్ పై ఏ విధమైన చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కోరారు. జిల్లాలో అధికారులు ఈ విధంగా పనిచేస్తుంటే కార్మికుల యొక్క సమస్యలు కోకోల్లోలుగా పెరిగిపోతూ ఉంటాయని అన్నారు. తక్షణమే క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించి వారు విధులకు వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శివ శంకర్, గంగాధర్, శివ, రాజు, సూరిబాబు, టి శ్రీను, రమణ, అప్పన్న, దుర్గ బాబు మొదలైన వారు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ క్రీడాకారుడిని అభినందించిన జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సంగిలి



**కాకినాడ, నవంబర్ 19 ( నిజం ప్రతినిధి ) :** గోవాలో 19 నుండి 22 వరకు జరిగిన 24వ పార జూనియర్ నేషనల్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము తరుపున జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, , కాకినాడ జిల్లా,కాకినాడ స్విమ్మింగ్ పూల్ లో పి.అప్పలనాయుడు స్విమ్మింగ్ కోచ్ వద్ద శిక్షణ పొందుచున్న చి.వి.దేవ చంద్రేష్ 50 మీ. ఫ్రీ స్టయిల్ ఈవెంట్ లో 1 సిల్వర్ పతకము మరియు 100 మీ. బ్రెస్ట్ స్ట్రోక్ ఈవెంట్ లో 1 సిల్వర్ పతకము సాధించినందుకు గాను మంగళవారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ బి.శ్రీనివాస కుమార్, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి క్రీడాకారుణికి మరియు కోచ్ కు అభినందనలు తెలిపియున్నారు.

# సిఎం పేషీకి దాఖలైన అర్జీపై.. వివేకానంద పార్కు జవహర్ వీధి గేటు తెరిచేందుకు స్పష్టత ఇవ్వాలని ట్రాఫిక్ పోలీస్ పరిశీలన కోరిన కమీషనర్

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం బ్యూరో ) ( రామరాజు ) నంబర్ 19 :** కాకినాడ సూర్యారావు పేట వివేకానంద పార్కు జవహర్ వీధిలోని స్వామివివేకానంద కాంస్య విగ్రహం ఎదురుగా తూర్పు వైపున వున్న మెయిన్ గేటును పార్కు వేళల ప్రకారం తెరిచేందుకు ట్రాఫిక్ పోలీస్ క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి స్పష్టత ఇవ్వాలని సి ఎం కార్యాలయం నుండి ప్రజా ఫిర్యా దుల పరిష్కా రవ్యవస్థ ద్వారా వచ్చిన అర్జీ పై నగర పాలక సంస్థ కమిషనర్ ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ప్రత్యక్ష పరిశీలనతో ప్రత్యేక చర్యలు వహించి ట్రాఫిక్ అధికారుల నుండి పరిష్కార నివేదిక కోరారు. మూడేళ్ల కిందట కరోనా లాక్ డౌన్ నుండి పార్కు గేట్లు మూసివేశారు. వృద్ధులు వాకింగ్ కోసం కాకుండా ఆహ్లాదం కోసం పార్కులోకి వెళ్లేందుకు చుట్టూ తిరిగి వెళ్ళడానికి కీళ్ళ నొప్పులతో అవస్తలు చెందుతున్నారని పౌర సంక్షేమ సంఘం గ్రీవెన్స్ లో అనేక సార్లు పిర్యాదు చేసింది. ట్రాఫిక్ పోలీస్ ఆంక్షలున్నాయని బుట్టదాఖలవుతున్న తీరుపై విసుగు చెందిన పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు సి ఎం చంద్ర బాబు నాయుడు పేషీకి గత నెలలో ప్రజాసంత కాలతో లేఖవ్రాసారు. స్పందించిన పేషీ జిల్లా కలెక్టర్ ద్వారా కార్పొరే షన్ కి పంపించి పరిశీలన



చేసి ట్రాఫిక్ పోలీస్ క్షేత్ర స్థాయి పరిశీలనతో స్పష్టత ఇవ్వాలని కోరింది. ఈ సందర్భంగా రమణ రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కార్యాలయం మాధవనగర్ జంక్షన్ నుండి నాగమల్లి తోట వరకు వున్న సైకిల్ ట్రాక్ పొడవునా నిలిపిన పాసిక్ గొట్టాలు సిమెంట్ గట్లు తొలగించడం వలన ట్రాఫిక్ ఇబ్బం దులు వాహనాల పార్కింగ్ అవస్థలు తొలగి సైకిల్ ట్రాక్ మార్గం కొనసాగు తున్న రీతిగానే వివేకా నంద పార్కు వద్ద నూకాలమ్మ గుడి వీధి జవహర్ వీధి మార్గా లలో ప్లాట్ ఫారం చెంత సైకిల్ ట్రాక్ ను ఆను కుని వున్న గొట్టాలు గట్లు తొలగిస్తే ఇబ్బం దులు తొలగుతాయ న్నారు. పార్కు వద్ద వాహనాల పార్కింగ్ కు ప్రదేశం నిర్ణయించక పోవడం వలన పశువుల ఆసుపత్రి వీధిలో ఇండ్ల ముందు పార్కింగ్ వలన ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. పార్కుకు మూడు వైపులా వున్న ప్రధాన గేట్లు తెరిపించి ప్రజలకు ఉద్యానానికి వెళ్ళే సౌకర్యాలు కల్పించా లని కోరారు.

# ప్రభుత్వం రజకులకు ఇచ్చిన జీవోలను డిఎల్పిఓలు అమలు చేయాలి

## - డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజుకు రజక సంఘం నాయకుల విజ్ఞప్తి

**ఏలూరు నవంబర్ 19 ( నిజం పత్రిక ప్రతినిధి ) :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన జీవోలను జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను పూర్తిగా అమలు అయ్యేటట్టు చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి భీమవరం నరసాపురం జంగారెడ్డిగూడెం ఏలూరు నూజివీడు అధికారులను సంబంధిత జిల్లా పంచాయతీ అధికారులకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రజకజన సంఘ అధ్యక్షులు చిలకలపల్లి కట్లయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల ప్రకారం డిపిఓ, డివిజ నల్ పంచాయతీ అధికారులు రజకుల చెరువులపై వారి హక్కులపై సూచనలు జారీ చేశారన్నారు. భీమవరం డివిజనల్ పంచాయతీ అధికారి బాలాజీ ఈ మేరకు ఆదేశాలిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో 892 ప్రకారం గ్రామపంచాయతీలో రజకులకు ఒక చెరువును కేటాయిస్తూ తీర్మానం చేసి జీవో 343 ప్రకారం నిర్ణయిం చే అధికారం డివిజనల్ పంచాయతీల తీసుకోవాలని ఆయన ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రతి గ్రామ పంచా యతీలోనూ, గ్రామంలో ఉన్న చెరువులు మంచినీటి చెరువు తప్పించి ఉన్న చెరువుల్లో విధిగా ఒక చెరువును కేటాయించాలని ఒకే ఒక్క చెరువునట్లయితే సగభాగం రజకులకు ఉన్న భాగం మంచినీటి కొరకు చెరువు లేకపోతే కచ్చితంగా గ్రామపంచాయతీ చెరువు తవ్వించాలని ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు



.రజకలుకు కేటాయించిన చెరువులు అన్యాక్రాంతం అవ్వకుండా వారి చెరువుల వారి దగ్గరే ఉంచుకొని ఉండాలని ఇతరులకు ఎవరికీ కౌలుకు ఇవ్వకూడదని, అలా చేసినట్లయితే రజకులు ఇబ్బంది పడతారని ఈ విషయంలో ఏ గ్రామాలకు ఏ చెరువు ఇచ్చారని విస్తీర్ణము లీజు వివరాలు సంఘం రిజిస్ట్రేషన్ ఇతర వివరాలు పొందుపర పరచి తమకు నివేదిక పంపించాలని డివిజనల్ పరిధిలో ఉండే అందరూ పంచాయతీ విస్తరణా అధికారులకు గ్రామ కార్యదర్శు లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అ దేశాలను దిక్కరించిన అధికారులపై తగు చర్యలు తీసుకోబడు నని ఆదేశాలు ఇచ్చారని విలేకరులకు వివరించారు. అనేక జీవోలు ఇచ్చినప్పటికీ కొన్ని చోట్ల క్రింది స్థాయి అధికారులు అమలుపరచినందువల్ల రాష్ట్రంలో అనేక జిల్లాల్లో రజక వృత్తిదారులు వృత్తిపరమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు.రజకుల సమస్యలను, రజకులకు శాశ్వత కు కల్పించాలని కోరామన్నారు.రజకులు వృత్తిచెరువుపై ఎదుర్కొంటున్న సమస్యలు తమ ప్రభుత్వం వస్తే తప్పనిసరిగా పరిష్క రిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారని అన్నారు.రజకుల సమస్యలవిషయం లో ఉమ్మడి జిల్లాల శాసనసభ్యులతో పాటు డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన రఘురామ కృష్ణంరాజు తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.గతంలో కాళ్ల మండలం పెదమీరంలో రజకుల ఆహ్వానం మేరకు వెళ్లిన తనకు అక్కడ స్థానిక రజకులు వృత్తిపరమైన ఇబ్బందులు ఏకరూపెట్టారన్నార అక్కడి సమస్యలను కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు దృష్టికి తీసుకు రజక సమస్యల పరిష్కారం కోరుతా మన్నారు.రాష్ట్ర రజక సంఘ ప్రధాన కార్యదర్శిగా ఉ మ్మడి జిల్లా రజకజన సంఘ అధ్యక్షులుగా రజక సంఘం ద్వారా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నూతనముగా రజక ఫెడరేషన్ డైరెక్టర్ ఆదేశాలు వచ్చిన ఉప్పులూరు చంద్రశేఖర్ కు అభినందనలు తెలిపారు

# గూడెం కొత్త వీధి పంచాయతీలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామసభ : గ్రామపంచాయతీ సర్పంచ్ సుభద్ర

**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ) నవంబర్ 19 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండ లంలోని గూడెం కొత్త వీధి గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం పనుల వివరాలపై గ్రామ పంచాయతీ సర్పంచ్ సుభద్ర ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ గ్రామ సభను నిర్వహించారు గత రెండు సంవత్సరాలుగా గూడెం కొత్త వీధి గ్రామ పంచాయతీలో జాతీయ ఉ పాధి హామీ పథకం కింద అమలు చేసిన పనుల వివరాలను వాటికి చేపట్టి



న నిధుల ఖర్చుల వివరాలను ఈ సోషల్ ఆడిట్ గ్రామ సభలో ఏపీవో చల్లంగి రాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది వివరాలను వెల్లడించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జోగిరాజు బత్తుల సిద్ధార్థ మార్క్ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు ఎక్స్ జడ్పిటిసి నళిని ఎక్స్ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ జనసేన పార్టీ నాయకుడు నాడీని సత్యారావు జికే విధి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోన ఎల్లారావు బిజెపి నాయకులు లక్ష్మణ్ గ్రామపంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ సచివాలయ సిబ్బంది గ్రామీణ ఉపాధి పథకం ఆడిట్ అధికారులు రామ్మూర్తి ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ సాయి పవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 277 ధాన్యము కొనుగోలు రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు



**కాకినాడ, నవంబర్ 19 ( నిజం ప్రతినిధి ) :** ఖరిఫ్ 2024-25 రైతులు పండిచిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తుకులకు అమ్ముకొని మోసపోకుండా నాణ్యత ప్రమాణాలకు లోబడి వున్నా ధాన్యమునకు కనీస మద్దతు ధర పొందాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో కోరారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారు కాకినాడ జిల్లాలో 277 ధాన్యము కొనుగోలు కేంద్రాలను రైతు సేవ కేంద్రాలలో ఏర్పటు చేయటం జరిగినది. ప్రభుత్వం వారు సాధరణ రకము ధాన్యమునకు కనీస మద్దతు ధర క్వింటాలకు రూ2,300/- , గ్రేడ్ - ఎ రకమునకు క్వింటాలకు రూ 2,320/- నిర్ణయించినారు. ధాన్యము సేకరణకు అవసరమగు గోను సంచులను, హమలీలను, రవాణా వాహనములను ప్రభుత్వం వారిచే ఏర్పాటు చేయబడును. ఒకవేళ రైతు ఏర్పాటు చేసుకున్నట్లుతే వాటి సొమ్మును ప్రభుత్వం నేరుగా రైతు ఖాతా లలో జమ చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఖరిఫ్ 2024-25 సంబంధించి ఇప్పటివరకు 8,064 టన్నుల ధాన్యమును 1003 రైతుల వద్ద నుండి సేకరించటమైనది. అందుకు గాను రైతులకు 16.22 కోట్లల రూపాయలను కొనుగోలు చేసిన 24 గంటలలో నేరుగా రైతుల ఖాతాలలో ధాన్యము సొమ్ము జమ చేయబడినది. రైతులు ప్రోకుర్మేంట్ షెడ్యూలింగ్ కొరకు రైతు సేవ కేంద్రములకు వెళ్ళవలిసిన అవసరము లేకుండా వాట్సాప్ ద్వార షెడ్యూలింగ్ చేసుకొనే వెసులుబాటు కల్పించటమైనది. 7337359375 నెంబర్ కు వాట్సాప్ సందేశం పంపి ఆధార్ నెంబర్ తో ప్రోకుర్మేంట్ షెడ్యూలింగ్ చేసుకోనవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. మద్దతు ధర కన్నా తక్కువ ధరకు ధాన్యము విక్రయించవలసిన అవసరము లేదు. రైతులు ధాన్యము మద్దతు ధరలో ఏ విధమైన సమస్యలు వచ్చిన జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ 8886903611 నెంబర్ కు ఫోన్ కాల్స్ ద్వార లేదా వాట్సాప్ ద్వార ఫిర్యాదు చేయవచ్చును. సంభందిత రైతు సేవ కేంద్రాలను, మండల వ్యవసాయ అధికారిని లేదా మండల రెవెన్యూ అధికారి వారిని సంప్రదించవచ్చునని కాకినాడ జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్రత్యేక ప్రివెంటువ్ అంకాలజీ ఓపి ప్రారంభం

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం బ్యూరో ) ( రామరాజు) నవంబర్ 19 :** క్యాన్సర్ నిర్ధారణ,త్వరితగతి నివారణకు పటిష్టమైన వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని దానిలో భాగం గా కాకినాడ ప్రభుత్వం సర్వజన సామాన్య ఆసుపత్రిలో ప్రత్యేక ప్రివెంటూవ్ ఆంకాలజీ ఓ పి విభాగం ప్రారంభించడం జరిగిందని కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి సూపరింటేండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఓపి బ్లాక్ మొదటి అంతస్తు లో 19 వ నేంబర్ ఓపి విభాగాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవనం లో పెరుగుతున్న పారిశ్రామిక రంగాల కాలుష్యం, క్రిమిసంహారక మందుల వినియోగం ద్వారా ఆహార పదార్ధాలు పండించి వాటిని బుజించడం మూలంగా అధిక జనాభా క్యాన్సర్ భారీన పడి ప్రాణాలు కోల్పోవడం తరచు జరుగున్న నేపథ్యంలో ప్రభుత్వం క్యాన్సర్ పై అవగాహన కల్పించి ముందస్తు పరీక్షలు ద్వారా ప్రాణ నష్టం తగ్గించే చర్యలు చెపట్టడం జరిగిందని అన్నారు.తాజాగా జిజిహేచ్ లో వారానికి రెండు రోజులు ప్రతీ మంగళవారం, గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మూడు రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వారల్, బ్రెస్ట్, సర్వయికల్ క్యాన్సర్ ముందస్తు రోగ నిర్ధారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నోడల్ ఆఫీసర్ డాక్టర్ రుక్మిణి మాట్లాడుతూ హెూమిబాబా




క్యాన్సర్ పరిశోధన ఆసుపత్రి లో సంపూర్ణ శిక్షణ కలిగిన 9 మంది క్యాన్సర్ వైద్య నిపుణులతో కూడిన బృందం జిజిహెచ్ లో ముందుస్తు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రేడియోలాజి అంకాలజీ విభాగం అధిపతి జిజి హెచ్ డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసన్ మాట్లాడుతూ క్యాన్సర్ భారిన పడి బాధ పడేదానికన్నా ముందుగానే మెల్కొని జాగ్రత్తపడడం కోసం ఈ విభాగం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎన్ ఏసీ, భయాప్సీ, వంటి పాత పద్ధతులు లేకుండా రోగికి ఎటువంటి నొప్పి బాధా లేని ఆధునిక పద్ధతి ద్వారా ఈ స్ట్రీనింగ్ టెస్టు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సురేష్, డాక్టర్ నరేంద్ర,డాక్టర్ సమంత్, డాక్టర్ హరిత.డాక్టర్ సౌజన్య, డాక్టర్ అర్పిత,డాక్టర్ నరసింహలు తో బాటు నర్సింగ్ గ్రేడ్ -1 సూపరింటేండెట్ ఎన్. సంధ్యారాణి, పలువురు నర్సింగ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి కట్టుబడే ఉద్యోగ విధానం వుండాలి

## - అన్యమత ఉద్యోగుల పేరిట అంటరానితనం తగదు!

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం బ్యూరో ) ( రామరాజు) నవంబర్ 19 :** మందిరం'మసీదు'చర్చిమున్నగు ప్రార్థనాస్థలాల వద్ద అన్నికులాలు అన్ని మతాల వారు భక్తులకు అవసరమైన వస్తువులుఅమ్ము కునే వ్యాపార అనుమతులకు అడ్డంకులు ఉండరాదనిపౌర సంక్షేమసంఘం కోరింది.మసీదు వద్ద ముస్లింలు చర్చివద్దక్రైస్తవు లు మందిరం వద్ద హిందువులు మాత్రమే వ్యాపారాలు చేయాలనే ఆంక్షలు తగవన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ కార్యాలయా ల్లో అన్ని కులాలు మతాలు పనిచేస్తున్న ఉద్యోగుల రీతి గానే ఎండోమెంట్స్ వక్ఫ్ మిషనరీస్ సంస్థల్లో అన్ని కులాలు మతాలకు చెందిన ఉద్యోగులు పనిచేసే విధానం ఉండాలన్నారు. మతం ఏదైనా రాజ్యాంగానికి కట్టుబడి పనిచేసే విధానం వుంటేనే ప్రజాస్వామిక ఫలితాలు ఉంటాయన్నారు. హిందూ దేవాలయాల లో హిందూయేతర ప్రభుత్వ ఉద్యోగులు వుండకూడదంటూ అన్యమతస్తులుగాఅంటరాని తనాన్ని ఏర్పరచడం మంచి పద్ధతి కాదన్నారు. టిటిడి నూతన పాలక వర్గం అనుసరిస్తున్న సనాతన విధానాలు కొందరికి ఆకర్షణీయంగా వున్నప్పటికీ సమూలంగా సమాజ విచ్ఛిన్నానికి దారి తీస్తాయని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. దేవాలయాలు మసీదులు చర్చిలలో అన్యమత ప్రచారాలు చేసే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. పేలున్నాయని నెత్తి మీద జుట్టు గొరగడం సరికాదన్నారు. క్రైస్తవు డైన యేసుదాసు పాడిన అయ్యప్ప కీర్తనలు లేకుండా శబరిమల ఆలయం నిర్వహణ జరగదని అదే రీతిగా భూదేవి బూబీనాంచారీగా అవతారమెత్తి శ్రీహరి కోసం వచ్చిందన్న విశ్వాసంతో వేలాది ముస్లింలు తిరుమలలో శ్రీవారిని దర్శిస్తారని వావర్ ను దర్శించ కుండా అయ్యప్ప



దర్శనం చేసుకునే హిందూ స్వాములు లేరని అటువంటి ప్రజాస్వామిక దేశంలో అన్యమత ఉద్యోగుల పేరిట అడ్డుగోడలు సృష్టించడం సమాజ హితాన్ని కోరే దృక్పథం కాదన్నారు.

# సుఖశాంతులు నెలకొల్వాలన్నదే బ్రహ్మకుమారీల లక్ష్యం



**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం బ్యూరో ) ( రామరాజు) నవంబర్ 19 :** శరీరానికి వ్యాయామం ఎంత అవసరమో మనస్సుకు కూడా అంతే అవసరమని బ్రహ్మ కుమారి రమాదేవి పేర్కొన్నారు. కార్తీక మాసం పర్వదినం పురస్కరించుకుని మంగళ వారం కాకినాడ రాజాజీ వీధిలో ఉన్న బ్రహ్మకుమారి భవనంలో మీడియా మిత్రులతో ఆధ్యాత్మిక, ఆత్మీయ సమావేశంను ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ భారత దేశం ఒక ఆధ్యాత్మిక శక్తని కొనియాడారు. నైతిక విలువలను పెంపొందించి అందరి జీవితాలలో సుఖశాంతులను నెలకొల్వాలన్నదే బ్రహ్మకుమారిల లక్ష్మన్నారు. ఈ నెల 21వ తేదీన బంగారు రథంపై సోమనాధేశ్వరుడు కాకినాడ నగరంలో ప్రజలకు దర్శనం ఇస్తారని, ఆ రోజు జరగు రథ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో అన్ని రంగాలలో భ్రష్టాచారం పెరిగి రోజురోజుకి నైతిక విలువలు కోల్పోయి దుఖ: అశాంతులు పెరిగిపోతున్నాయని ఆమె ఉపరీకరించారు. బ్రహ్మ కుమారీస్ విశ్వ విద్యాలయంలో మమేకమై అక్కడ జరగుతున్న మంచిని సమాజానికి తెలియచెప్పాలని కోరారు. అనంతరం ఒత్తిడిని ఎలా అధిగమించాలని రమాదేవి హితోపదేశం చేశారు. ఈ సమావేశంలో బికె రజనీ దేవి దీదీ, రామేశ్వరి, మీరా, లక్ష్మి, గంగ, పద్మ, పాపారావు, నాగబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముగుగు "కాల్వ" నిర్మాణానికి పంచాయతీ నుండి ఎటువంటి నిధులు కేటాయించలేదు!

## గూడెం కొత్త వీధి గ్రామపంచాయతీ సర్పంచ్ సుభద్ర

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి జిల్లా నవంబర్ 19 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని మండల ప్రజా పరిషత్తు నిధులతో నిర్మించిన మురుగు కాలువకు గ్రామపంచాయతీ నుండి నిర్మాణానికి ఎటువంటి నిధులు మంజూరు చేయలేదని గూడెం కొత్త వీధి గ్రామపంచాయతీ సర్పంచ్ సుభద్ర తెలిపారు. గూడెం కొత్త వీధి గ్రామపంచాయతీ నుండి మండల ప్రజా పరిషత్ నిధులతో నిర్మించిన మురుగు కాలువకు 15 లక్షల రూపాయలు పంచాయతీ నుండి కేటాయించి నిధులు స్వాహా చేశారంటూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొక్కలి రమేష్ చేసిన ఆరోపణలో ఎటువంటి వాస్తవం లేదని ఆమె పేర్కొన్నారు ఇటీవల జరిగిన గ్రామసభలో తాను గ్రామపంచాయతీలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను మాత్రమే తెలియజేశానని గ్రామపంచాయతీ తరఫునుండి మురుగు కాలువల పూడికతీత పనులను



మాత్రమే చేపట్టడం జరిగిందని ఈ విషయాన్ని తెలియజేయడం జరిగిందని అయితే దీనిని తప్పుగా అర్థం చేసుకొని మురుగు కాలువకు గ్రామపంచాయతీ నుంచి 15 లక్షల నిధులు విడుదల చేసి స్వాహా చేశారంటూ ఆరోపించారని ఆమె తెలిపారు గ్రామపంచాయతీ నుండి మురుగు కాలువ నిర్మాణానికి ఎటువంటి నిధులు కేటాయించలేదని ఈ విషయాన్ని అందరూ గ్రహించాలని ఆమె కోరారు. గూడెం కొత్త వీధి గ్రామపంచాయతీ నుండి చేపట్టిన పనుల వివరాలు పూర్తిగా ఆన్లైన్లో ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరు స్వయంగా పరిశీలించుకోవచ్చునని ఎక్కడ ఏ కార్యక్రమం జరిగిన దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ లో నమోదు చేస్తుందని ఆమె తెలిపారు గ్రామపంచాయతీలో కూటమి నాయకుల సహాయ సహకారాలతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఇందుకు ఉమ్మడి కూటమి నాయకులు పూర్తిగా తమ సహాయ సహకారాలు అందించాలని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు అవుతున్నాయని అంతేతప్ప గతంలో సరైన నిధులు పంచాయతీలకు మంజూరు కాలేదని అటువంటి అప్పుడు పంచాయతీ నుండి 15 లక్షల నిధులు ఎలా మురుగు కాలువ నిర్మాణానికి కేటాయిస్తామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఆరోపణ చేసిన వ్యక్తులు పూర్తిస్థాయిలో వివరాలను తెలుసుకొని ఆరోపించాలని అంతేతప్ప పంచాయతీలో చేపట్టిన పనుల విషయంలో మాట్లాడిన మాటలను ఇలా ఆరోపించడం భావ్యం కాదని సర్పంచ్ సుభద్ర తెలిపారు.

# జాప్ 32వ వార్షికోత్సవం సందర్భంగా రోగులకు జిల్లా ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్ పాలు పంపిణీ

## - రాష్ట్ర జాప్ యూనియన్ ఆదేశాల మేరకు




**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 19 :** అల్లూరి సీతారామరాజు జిల్లా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ 32వ వార్షికోత్సవం పూర్తయిన సందర్భంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా జాఫ్ అధ్యక్షుడు పనసల చిట్టిబాబు,వైస్ ప్రెసిడెంట్ గబులంగి హనుమంతరావు, కోశాధికారి కదుళ్ళ శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పాడేరు జిల్లా ఆస్పత్రి లో రోగులకు బ్రెడ్డు,పాలు,పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల కార్యాలయాలకు సందర్శించి జాబ్ యూనియన్ సభ్యుల జాబితాను అధి కారులకు సమర్పించడం జరిగింది. జిల్లాలో జాఫ్ యూనియన్ అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు తెలపారు.ఈ కార్యక్రమంలో జి.చిన్నారావ్, ఎస్ శివ,కె రాజబాబు,జి కామేశ్వరరావు, వి రంగా రావు ,ఎంఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి నాయుడుకి శుభాకాంక్షలు

**ఏలూరు నవంబర్ 19 ( నిజం పత్రిక ప్రతినిధి ):** ఆర్టీసీ రీజనల్ బోర్డు (విజయవాడ జోన్) చైర్మన్ గా నియమించబడిన జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పల నాయుడుని సోమవారం ఏలూరు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం జనసేన పార్టీ నాయకులుశుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సముచిత స్థానం కల్పించి ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ గా నియమించడం



అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల బాలాజీ,వెజ్జు రాంబాబు ఎర్రంశెట్టి సతీష్ పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో నిలిచిన నేత ఇందిరాగాంధీ



**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ( నిజం బ్యూరో ) ( రామరాజు) నవంబర్ 19 :** దేశ ప్రధానిగా, అత్యంత ప్రజాధరణ కలిగిన శక్తివంతమైన మహిళా నేతగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలనలో అత్యంత ధైర్యవంతురాలుగా జనాకర్షణ పథకాలతో ఇందిరమ్మగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారని అన్నారు. బ్యాంకులను జాతీయం చేసి విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న గొప్ప ధీరశాలి ఇందిర అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించకుండానే 8 లక్షల రూపాయల నిధులు హాం పట్

## - అల్లూరి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నామని పేర్కొన్న దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుచ్చిబాబు

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 19 :** జి.కే వీధి : మండలంలోని దేవరపల్లి పంచాయతీ గూనలలంక గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సిమెంట్ రోడ్లు వేయకుండానే నిధులు స్వాహా చేసినవారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ బుజ్జి బాబు డిమాండ్ చేశారు.దేవరపల్లి పంచాయతీ గూనలాలంక గ్రామానికి 100 మీటర్లు,దేవరపల్లి గ్రామంనికి వంద మీటర్లు సీసీ రోడ్లు నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం నిధుల ద్వారా దాదాపుగా రూ/- 8 లక్షల రూపాయలు ఖర్చు చేశారని సోషల్ ఆడిట్ అధికారులు తెలిపారు.ఈ నిధులు గత పది నెలల కిందటే నిర్మాణం పూర్తి చేశారని సోషల్ ఆడిట్ అధికారులు పేర్కొన్నారు. తాజాగా దేవరపల్లి పంచాయతీ నుంచి ఈ సిసి రోడ్లు నిర్మాణానికి ఎనిమిది లక్షల రూపాయలు వెచ్చించినట్లు ఇటీవల జరిగిన గ్రామసభలో సర్పంచ్ బుజ్జిబాబు తెలియజేసి సిసి రోడ్ల నిర్మాణన్ని పరిశీలించగా అక్కడ సీసీ రోడ్డు అనే ఆనవాలే లేదని నిర్మాణమే ప్రారంభం కాలేదని అక్కడకువెళ్లగా నిజాలు బయటపడ్డాయని ఆయన తెలిపారు.సిసి రోడ్డు నిర్మించకుండా ఏం బుక్ లేకుండా నిధులు సహా చేసిన అధికారులకు,గుత్తేదారునికి విచారణ



జరిపించి మా గ్రామానికి సిసి రోడ్డు నిర్మించాలని సర్పంచ్ మరియు గ్రామస్తులు ఆరోపించారు.సత్వరమే న్యాయం జరగాలని లేనియెడల దీనిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చెయ్యనున్నమని సర్పంచ్ బుజ్జిబాబు, గ్రామస్తులు రామకృష్ణ, సంతోష్,కృష్ణ,రామారావు కూటమి నాయకులు పేర్కొన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోటీలో ఆరుగురు



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) నవంబర్ 19 : తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాలులో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లు పరిశీలన చేశారు. ఆరుగురు అభ్యర్థులు వేసిన నామినేషన్లు అన్ని సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గానికి అభ్యర్థులుగా బుర్ర గోపి మూర్తి, గంధం నారాయణ రావు, నామా వెంకటలక్ష్మి, కవల నాగేశ్వరావు, పులుగు దీపక్, అహమద్ షేక్ పోటీలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవిన్యూ అధికారి జె వెంకట్రావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# జీకే వీధి మండల కేంద్రంలో " వరల్డ్ టాయిలెట్ డే " సందర్భంగా ర్యాలీ

గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 19 : గూడెం కొత్త వీధి న్యూస్ గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఈరోజు" వరల్డ్ టాయిలెట్ డే " సందర్భంగా మండలం హెడ్ క్వార్టర్ నందు (జి. కె వీధి ) నందు ర్యాలీ నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమం లో జె పాపారావ (ఈవో పీఆర్డి), కళ్యాణ్ రామ్ (ఆర్డబ్ల్యూఎస్ ఏఈ) ,హౌసింగ్ ఏఈ సూరిబాబు పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ మరియు సచివాలయం సిబ్బంది అందరు పాల్గొని ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది




# అమ్మవారి దారకొండ పంచాయతీలో కాఫీ రైతులకు అవగాహన కార్యక్రమం



గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 19 : జీకే వీధి మండలం,ఏ దారకొండ పంచాయితీ, పెబ్బంపల్లి గ్రామం లో ప్రెసిడెంట్ ,ముర్ల సత్యవతి వైస్ ప్రెసిడెంట్ ముర్ల, చంటిబాబు అద్వర్యంలో కాఫీ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో జీకే వీధి మండల ఎఫ్ సి, చిన్నరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఎఫ్ సి, చిన్నరావు మాట్లాడుతూ కాఫీ రైతులు అందరూ కూడ దళారీ చేతులలో మోసపోకుండా ఐటీడీఏ మేక్స్ ,జీసిసి ,సంయుక్తంగా కాఫీ పళ్ళు, చెర్రీ, పార్చిమెంట్, కోనుగోలు చెయ్యటం జరుగుతుంది అని చెప్పటం జరిగింది,ఐటీడీఏ మేక్స్, కాఫీ పళ్ళ 44, రూపాయిలు, జీసిసి చెర్రీ 150,రూపాయలు పార్చిమెంట్ 285 రూపాయలు కొనుగోలు చెయ్యటం, జరుగుతుంది, అని కూడచెప్పటం జరిగింది, కాబట్టి దళారీ చేతులలో మోసపోకుండా ఐటీడీఏ మేక్స్, జీసిసి కి ఇచ్చి లబ్ది పొందాలని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమం లో స్థానిక లైజాన్ వర్కర్, లక్ష్మణారావు, అన్ని పంచాయితీల లైజన్ వర్కర్స్ కాఫీ రైతులు పాల్గొన్నారు.

# వంచుల, వీరవరం, జర్రెలు,గ్రామాలలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం

## - జీకే వీధి వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో

గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 19 : గూడెం కొత్త వీధి మండలంలో వంచుల పంచాయితీ వంచుల,వీరవరం మరియు జెర్రెలలో, గ్రామాలలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం మండలం లో రాజ్మా పంట వేసిన రైతులు అందరు కుడా పంట బీమా యేకరానికి 300/- చెల్లించ వలసిందిగా మరియు రబీ ఇ పంట నమోదు చెయ్యించుకోవాలి, అలాగే గంజాయి సాగు నిర్మూలించుకొని ప్రత్యామ్నాయం పంటలు సాగు చేసుకోవాలి అని కోరడమైనది ఈ కార్యక్రమంలో వంచుల సర్పంచ్ , జర్రెల ఎంపీటీసీ ఉమ్మడి కూటమి నాయకులు, , చలం, శశాంక్, సచివాలయ సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్, పాల్గొన్నారు




# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు

గూడెం కొత్తవీధి మండల ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా,నవంబర్ 19 : గూడెం కొత్తవీధి మండలంలో దామనాపల్లి పంచాయతీ దామనపల్లి గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్త మాదల సతీష్ యొక్క కుమారుడు మాదల జాస్విత్ శివ పవన్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లే వీర వెంకట్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు దామనపల్లి వెళ్లి మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న మాదల సతీష్ కుమారుడిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్(సిద్దూ ), జీకే వీధి జనసేన పార్టీ నాయకులు కూడ మధు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, చింతపల్లి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు ఉగ్రంగి లక్ష్మణరావు, జయరాజు చిన్న తదితరులు పాల్గొని మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న బాబును ఆశీర్వదించారు.



# జిల్లా రోడ్లపైనా టోల్

**ఒకటి తరువాయి**

పైలట్ ప్రాజెక్టుగా టోల్‌గేట్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. 'ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు. కానీ, ఆలోచనలు ఉన్నాయి' అని అన్నారు. ' జనవరిలో పండగ సందర్భంగా ఎవరైనా రాష్ట్రానికి వస్తే మెరుగైన రోడ్లు కనిపించాలన్న ఆలోచనతో ఈ విధంగా చేస్తున్నాం.' అని ఆయన అన్నారు. ఈమేరకు మీలో ఆసక్తి ఉన్న వారు చేతులు ఎత్తాలని చంద్రబాబు కోరగా పలువురు ఎంఎల్‌ఏలు చేతు లెత్తారు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర,జాతీయ రహదారులకు వెళ్లే మార్గాల్లో టోల్‌గేట్లు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు సిఎం తెలిపారు. గత ప్రభుత్వం అన్ని రహదారులను విచ్ఛిన్నం చేసిందని, పెద్ద ఎత్తున గుంతలు పడినా పట్టించుకోలేదన్నారు. నిధుల కొరత కారణంగా గ్రామీణ రహదారులు కాకుండా పట్టణాల నుంచి జిల్లా కేంద్రాలకు వెళ్లి ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు టోల్ గేట్లు పెట్టాలని యోచిస్తున్నట్టు తెలిపారు. ఆటోలు,ద్విచక్ర వాహనాలకు మినహాయింపు ఇస్తూ మిగతా నాలుగు చక్రాల వాహనాలు, భారీ వాహన దారుల వద్ద టోల్ ఫీజు వసూలు చేయాలని ఆలోచిస్తున్నామని వివరించారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు తానే పిపిపి పద్ధతిలో జాతీయ రహదారుల అభివృద్ధి ప్రతిపాదన చేశానని అప్పట్లో తనను అందరూ వ్యతిరేకించారని, కానీఇప్పుడు దేశ వ్యాప్తంగా నాలుగు, ఆరు, ఎనిమిది, 14 లైన్ల జాతీయ రహదారులు కూడా వచ్చాయని, అన్నింటికి టోల్‌గేట్లు వచ్చాయన్నారు. ప్రస్తుతం జాతీయ రహదారి అభివృద్ధి చెందిన తరువాత తక్కువ సమయంలోనే ఎక్కువ దూరం వెళ్తున్నారని తెలిపారు. 'ఒక ఆలోచన దేశాన్ని, ప్రపంచాన్ని మారుస్తుంది.' అని బాబు అన్నారు.

# కైకలూరు నియోజకవర్గంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు



ఏలూరు నవంబర్ 19 ( నిజం పత్రిక ప్రతినిధి ) : కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 107 వ జయంతి ఘనంగా నిర్వహించారు. కైకలూరు ఎన్జీవోస్ కాలనీలోని ఆయన ఇంటి వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయంతిని ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ నోబుల్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ద్వారా అనేక ఉద్యమాలు చేపడతామని నోబుల్ వెల్లడించారు .ప్రజా సమస్యలు పోరాటం చేసేది ఇకపై కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ముందు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.మండవల్లి మండలం మండల పార్టీ అధ్యక్షుడు బొరల కృష్ణ ఉపాధ్యక్షులు ఎస్సీ సెల్ఉపాధ్యక్షులు మద్దిరాల సంజీవరావు దండే సైమన్ రాజు ఎక్స్ సర్పంచ్ ఆచవరం బొడ్డు ఏసుబాబు సిఏ టు పత్తిపాడు అజిత్ సర్పంచ్ అలెక్స్ మూడు దోలపాడు మాజీ సర్పంచ్ ఓరి గంజి రెడ్డి వరదలపాడు జడ నాగరాజు వరదల పాడు ఉమ్మెత్త రాఘవ మాల మహానాడు మండల ప్రెసిడెంట్ తక్కెళ్ళపాడు బాబెల్ రాజు సొసైటీ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖకు ఆరోగ్య సహాయకులు మూల స్థంభాలు




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 19, ( నిజం న్యూస్ ) : వైద్య ఆరోగ్య శాఖకు ఆరోగ్యసహాయకులు మూల స్థంభాలని తూర్పుగోదావరి జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యసహాయకులకు రెండ్రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆనం కళా కేంద్రంలో డీ.ఎం.హెచ్.ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన ప్రసంగం చేస్తూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలు, జాగ్రత్తలపై ఆరోగ్యసహాయకులకు ఎంతో నిష్టాతులైన వారితో ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణలో ఆశక్తితో నేర్చుకున్న విషయాలను గ్రామాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలుచేయడం ద్వారా సమాజంలో వైద్య ఆరోగ్య శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకుని రావాలన్నారు. ఆరోగ్య సహాయకులు అంటే గ్రామాల్లో మలేరియా డాక్టర్లుగా ఎంతో అభిమానంగా ప్రజలు పిలిచే వారని, అదే ఆధరాభిమానాలను ఆరోగ్యసహాయకులు సైతం ప్రజారోగ్యం కోసం నిరంతర కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మలేరియా ఇంచార్జి అధికారి డాక్టర్ జె.సంధ్య మాట్లాడుతూ, జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో ఆరోగ్యసహాయకులు పాత్ర గురించి వివరించారు. గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు ప్రభలకుండా వీరు ఎంతో బాధ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం గురించి జిల్లా మలేరియా సహాయ అధికారి నక్కా వెంకటేశ్వరరావు వివరించారు. తొలిరోజు శిక్షణ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ ఐ.రామకృష్ణారావు, ఎం.పీ.హెచ్.ఈ.ఓ జీ.ఎస్.ఎస్.నాగు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 51 మంది ఆరోగ్యసహాయకులు విచ్చేసారు.

# నేడు రెడ్డి అప్పలనాయుడు పదవి స్వీకరణ మహోత్సవం

ఏలూరు నవంబర్ 19 ( నిజం పత్రిక ప్రతినిధి ) : ఎపిఎస్ ఆర్టీసీ విజయవాడ జోన్ రీజనల్ చైర్మన్ గా జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు ఈ నెల 20వ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏలూరు జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి పాల్గొన నున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి.కూటమి పార్టీల నాయకులు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు,మెగా అభిమానులు,శ్రేయోభిలాషులు, అభిమానులు ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో ఉంటారని ఏలూరు జనసేన పార్టీ కార్యాలయం ప్రకటనలో తెలిపింది.



# వాట్సాప్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ వంటి వల్ల ప్రజలను కించపరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

గోకవరం నవంబర్ 19, ( నిజం న్యూస్ ) : సి ఐ వై సత్య కిషోర్ ఆధ్వర్యంలో కోరుకొండ సర్కిల్లో ఉన్న గోకవరం,కోరుకొండ,సీతానగరం పోలీస్ స్టేషన్ సబ్- ఇన్స్పెక్టర్లు పవన్ కుమార్,రామ్ కుమార్, శ్యామ్ సుందర్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి. ముఖ్య విషయాలను సూచించారు. రానున్న సంక్రాంతి సందర్భంగా సర్కిల్ పరిధిలో కోడిపందేలు సంబంధించి ఎవరైనా కోడి కత్తులు తయారు చేయ కూడదని, కోడి పందాలు ఆడుటకు స్థలములు ఎవరు ఇవ్వకూ డదని ఒకవేళ ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కోడి కత్తులు తయారుచేసిన, కోడిపందాలు ఆడుటకు స్థలములు తయారుచేసిన వారిపై క్రిమినల్ చర్యలు పెట్టడం జరుగుతుం దన్నారు. బైండోవర్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. సైబర్ నేరాలకు ఎవరు బాధితులు కాకుండా సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతాయి వాటిని అరికట్టడం ఎలా అనే అంశంపై అలాగే ప్రజలు ఎవరూ కూడా సైబర్ క్రైమ్ బారిన పడకుండా మొబైల్ ఫోన్ కు ఏదైనా లింకులు వచ్చినట్లయితే వాటిని ఓపెన్ చేయకూడదని, అపరిచిత వ్యక్తులకు తమ యొక్క వ్యక్తిగత డేటాను షేర్ చేయకూడదని తెలిపారు. కాలేజీలు, స్కూళ్ళు, బస్టాండ్ ల వద్ద బహిరంగ ప్రదేశములలో ర్యాగింగ్ చేయకూడదని, ఒకవేళ ఎవరైనా ర్యాగింగ్ చేస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు పెట్టడం జరుగుతుందన్నారు. గంజాయి అమ్మడం ట్రాన్స్పోర్ట్ చేయడం గంజాయి తాగడం, సారా అమ్మడం తయారు చేయడం వంటివి ఎవరు చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సాప్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాలను ఉపయోగించి ఎవరినైనా కించపరిచేటట్లు చర్యలు చేసిన మాట్లాడిన వారిపై చట్టపరిమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోరుకొండ సర్కిల్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు అనగా గుండాట, పేకాట, సారా తయారు చేయడం అమ్మడం, గంజాయి త్రాగడం, ట్రాన్స్పోర్ట్ చేయడం వాటి వివరములు పోలీస్ లకు తెలియచేయా లన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జరిగే ప్రదేశముల వద్ద రైడ్ లు నిర్వహిస్తామని విషయం చెప్పిన వారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని వారికి ప్రోత్సాహక బహు మతులు కూడా ఇస్తామని చెప్పినారు. గోకవరం పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశంలో తెలిపారు.




EDITOR : KRANTHI KUMAR , Published from Chaithanya publication, Vijayawada, Hyderabad , E-MAIL : Varshaspurthi@gmail.com , CELL NO : 9848581888